# తోడు

**-పి.వి.డి.ఎస్. ప్రకాష్**

''వ్వాట్!'' గట్టిగా అరిచాను.

తెల్లవారుజాము నాలుగు గంటలు. లోకం ఇంకా తెల్లవారలేదు. ఓ బతుకు కథ ముగిసింది. ఓ జీవితం తెల్లవారిపోయింది.

సుమన్ చనిపోయాడన్న సమాచారం అందించిన ఫోన్ ఇక మాటా పలుకు లేకుండా మూగబోయింది. ఆ వార్త నమ్మలేకపోతున్నాను.

క్షణకాలంలో నీరసం, నిస్సత్తువ నన్నావరించాయి.

పాతాళంలోకి కూరుకుపోతున్న భావన.

హార్ట్‌ఎటాక్!

చిన్నవయసు జీవితాన్ని దొంగదెబ్బ తీసిన గుండెపోటు. అది పెద్ద బందిపోటు. పొంచి వుండి బతుకే దోచేసింది.

'సుమన్ ఇకలేడు!' ఆ ఊహనే భరించలేకపోతున్నాను.

సుమన్ ఆఫీసులో కేవలం కొలీగ్ మాత్రమే కాదు, అంతకుమించిన బంధం.

ఆ బంధం పేరు కళ్యాణి.

కళ్యాణి గుర్తుకు రాగానే ఒక్క ఉదుటన లేచి బైక్ స్టార్ట్ చేశాను.

చెప్పాపెట్టకుండా దగా చేసి హడావుడిగా సెలవు పుచ్చుకున్న సుమన్ సంగతి అలా వుంచితే సుమన్ సర్వస్వమని నమ్మివచ్చి నూరేళ్ల బంధాన్ని ఏర్పరచుకుని ఇప్పుడు ఏకాకైన కళ్యాణిని చూడాలి. ఆమెను ఓదార్చాలి. కనీసం ఆమె ఆవేదన నుంచి బయటపడేలా సాయం చేయాలి. బైక్ స్పీడ్ పెంచాను.

డిసెంబర్ నెల. చలిగాలి రివ్వున కొడ్తోంది.

సుమన్ కళ్లముందు మెదులుతున్నాడు. ఎప్పుడూ నవ్వుతూ, నవ్విస్తూ నానా హంగామా చేసే సుమన్ నిశ్శబ్దంగా లోకానికి టాటా చెప్పాడు.

నా బైక్ వెనుక సీటు ఖాళీగా, బోడిగా నన్ను వెక్కిరిస్తోంది.

శూన్యం...శూన్యం!

నిన్నటికి నిన్న రాత్రి సుమన్‌ని ఇదే బైక్‌మీద అతడింటికి దింపి వెళ్లాను.

అంటే కొన్ని గంటలముందు నా వాహనం వెనకాల కూర్చున్న సుమన్ ఇప్పుడు లేడంటే నమ్మేదెలా? గుండెంతా దిగులు, దిగులుగా ఉంది.

ఓ సందు మలుపు తిరగ్గానే సుమన్ ఇల్లొచ్చింది. బయట ఇరుగు పొరుగు జనం మౌనంగా.

మృత్యువును దగ్గరుండి చూసిన భీతి వారి కళ్లల్లో.

'ఏదో ఒకనాడు అందరూ ఇలాగే' అన్న భావన వారి ముఖాలలో. నిర్వేదంగా, నిస్తేజంగా నిలుచున్న వారినలా చూస్తుంటే చావు ఇల్లు ఇలాగే వుంటుందనిపించింది.

లోపలికి వెళ్లాను.

ముందు గదిలో సుమన్ శాశ్వత నిద్రలో. తెల్లదుప్పటి కప్పారు. తల దగ్గర దీపం. అగరొత్తుల వాసన గదంతా వ్యాపిస్తోంది.

చుట్టూ చూశాను. కళ్యాణి కన్పించలేదు. మళ్లీ సుమన్‌పై పడింది నా దృష్టి. గుండెనెవరో ఇనుప పిడికిలితో బిగించి నలిపేస్తున్నంత బాధ. చటుక్కున్న కళ్లల్లోంచి ఓ నీటి బిందువు రాలిపడింది.

సుమన్ ఆఖరి ప్రయాణానికి ఎంత తొందరపడ్డాడు? అవును జీవితంలో తుది మజిలీకి చేరుకున్నాడతడు. హడావుడిలేని ప్రయాణమది. పెట్టె, బేడా సర్దుకోనక్కర్లేదు. రైళ్ల చార్టులు, రిజర్వేషన్ వివరాలు సేకరించనక్కర్లేదు.

ఎవరికీ చెప్పనక్కర్లేదు. ఎవరి దగ్గరా వీడ్కోలు తీసుకోనక్కర్లేదు.

హడావుడిగా వెళ్లిపోవడమే. అంతే!

బాధని గుండెల్లోనే అదుముకుని మరో గదిలోకి వెళ్లాను.

ఆ గదిలో కళ్యాణి ఓ మూల ఒంటరిగా ఒదిగి కూర్చుంది. నెమ్మదిగా ఆమె దగ్గరకు నడిచాను. ఆమె నన్ను గమనించినట్లులేదు.

ఎటో చూస్తోంది.

''కళ్యాణీ'' పిలిచాను.

పలకలేదామె. ముందు గదిలోంచి మాటలు విన్పిస్తున్నాయి.

''రావాల్సిన వారెవరైనా వుంటే కబురు పెట్టండి. సాయంత్రానికల్లా ఆ పని అయిందనిపిస్తే సరి. మళ్లీ రాత్రయితే శవ జాగారణ!''

''ఎవరికి కబురు పెట్టాలి? వారిద్దరూ పెద్దలనెదిరించి పెళ్లి చేసుకున్నారు. ఆమెని పుట్టింటివారు గడప తొక్కనివ్వరు. అతడా అనాధ!''

ఆ మాటలు కళ్యాణి వింటున్నట్లులేదు.

మౌనంగా శిలలా అలా కూర్చునే వుంది.

నాకు భయమేసింది కళ్యాణిని అలా చూస్తుంటే.

కళ్యాణి నా ప్రియ నెచ్చెలి. చిన్నప్పట్నుంచీ ఇరుగుపొరుగున పెరిగినవారం. వయసొచ్చి పైటలేసిన కళ్యాణి ఒకప్పుడు నా కలల రాణి. నా మనసులో మాట పెదవి దాటకముందే నాతో వున్న చనువుకొద్దీ కళ్యాణి చెప్పేసింది తన మనసులోని మాటలని ''సుమన్‌ని ప్రేమిస్తున్నట్లు, పెద్దలు అంగీకరించనట్లు!''

ఆ తర్వాత కళ్యాణి నా కలల్లోకి రావడం మానేసింది. కాదు, కాదు తానే రావద్దని శాసించాడు. సుమన్‌తో పెళ్లి చేసే బాధ్యతను తనంతటతానే స్వీకరించాడు. నలుగురు మిత్రుల సాయంతో ఆలయంలో ఆ ఇద్దరినీ ఒకటి చేసాడు. ప్రేమ జంటకు పెళ్లి సంకెళ్లు!

అది జరిగి మూడేళ్లు అయింది. అయినా ఇప్పుడే జరిగినట్లుంది. మధుపర్కాలతో కళ్యాణి నా కళ్లముందే కన్పిస్తోంది.

అంతలోనే అపశృతి.

గూటిలోని ఓ పక్షి రివ్వున ఎగిరిపోగా శూన్యమైన పరిస్థితి.

''కళ్యాణీ!'' పిలిచాను. ఆమెలో స్పందన లేదు. ఏమైంది కళ్యాణికి? ఆందోళన. ఆమెను కుదిపి చూశాను. నాకా క్షణంలో కళ్యాణి అలా ఉండకూడదన్పించింది. ఆమె ఏడవాలి. కదిలి కదిలి ఏడవాలి. కడలిలో బడబానలం బద్దలైనట్లు కసితీరా ఏడవాలి. ఆ ఏడుపులో, ఆ ఉప్పెనలో విషాదమంతా కరిగి నీరవాలి.

అప్పుడు మళ్లీ మామూలు కళ్యాణి మిగులుతుంది.

''కళ్యాణి'' పిలిచాను నెమ్మదిగా.

కన్రెప్పలు టపటపలాడించింది కళ్యాణి. వెంటనే ఒక్కసారి విరుచుకుపడింది. రోదిస్తున్నట్లు ఆమె పక్కలు అదురుతున్నాయి.

ఆమె వీపు నిమిరాను నేను ఓదార్పుగా!

★★★

ఒక్కో క్షణం భారంగా కదులుతూ ఒక్కోరోజు ఒక్కో యుగంలా ఆ పదిరోజులూ గడిచాయి.

కళ్యాణి పెద్దలకు సుమన్ మరణవార్త చేరవేసినా వారు

**నుదుటి బొట్టు, చేతిగాజులు, తీసేసి తెల్లచీరని అతి రాక్షసంగా బహూకరిస్తుంది సంప్రదాయం. తెల్లచీర! కొత్త జీవితానికి శుభద్వారాలు తెరిచే శోభనం రోజున తానే స్వయంగా తెచ్చిచ్చాడు. తిరిగి మళ్లీ ఇన్నాళ్లకి మరో తెల్లచీర తనే కొనిచ్చాడు. ఈ తంతు వద్దన్నా ఇరుగుపొరుగు లక్ష్యపెట్టలేదు.**

కరుగలేదు.

భర్తపోయి ఒంటరిదైన తమ కూతురిని కనీసం పలకరించేందుకు కూడా వారికి మనస్కరించలేదు కాబోలు వారీ ఛాయలకే రాలేదు.

ఆఫీసుకు సెలవుపెట్టి ఆ తతంగమంతా దగ్గరుండి నేనే నడిపించాను. ఆఫీసులోని మిగతా స్నేహితులు, పెద్దలు వచ్చి కళ్యాణిని పరామర్శించి సానుభూతి ప్రకటించారు. సిబ్బంది ఒకరోజు వేతనాన్ని ఇచ్చేందుకు ముందుకు వచ్చారు.

ఈ కష్టకాలంలో మేమున్నామంటూ చూపిన ఆదరణకు కన్నీరు మున్నీరైంది కళ్యాణి. ఈ పదిరోజులూ ఆమె ఇంట్లోనే నేను. తలచుకుంటే బాధ. సుమన్‌తో కళ్యాణి వివాహం జరిగాక నాకు వివాహం మీదనే వైరాగ్యం పుట్టింది. ఇక జీవితంలోకి ఏ స్త్రీని ఆహ్వానించకూడదని కఠోర నిర్ణయానికి వచ్చాను. అంతే! అప్పట్నుంచీ బలవంతపు బ్రహ్మచర్యంతో బతుకు బండి లాగిస్తున్నాను.

నా ఇంట్లో నేను ఒంటరిని. అందుకే ఏ బాదరాబందీ, ఇబ్బందీలేని కారణంచే ఒంటరైన నా దేవత కళ్యాణికి కష్ట సమయంలో ఆదుకునేందుకు ఆమె ముంగిట్లోకి అడుగుపెట్టాను.

జీవితమా! ఎంత చిత్రమైనదానివి! కోరుకున్నది దక్కనీయవుకదా! అది సరే, ఈ వింత మలుపేమిటో?

ఆమె ఇంట్లో ఒకే కప్పు కింద మేమిద్దరం. ఈ కలయికనా నేను అభిలషించింది?

★★★

రాత్రి-

చుట్టూ చీకటి. వాకిట్లో జడలువిప్పుతున్న దెయ్యాల్లా తెగ ఊగుతున్నాయి చెట్లు.

మబ్బులు పట్టిన ఆకాశంలో అక్కడక్కడా నక్షత్రాలు.

లోన గదిలో మాటా పలుకులేని విషాదంలో కళ్యాణీ- యమునా కళ్యాణి రాగంలా వాకిట్లో నేను.

'ఈ రాత్రి తెల్లవారకుంటే బావుణ్ణు' పదే పదే కనిపించని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను. అవును! ఈ రాత్రి తెల్లవారకుంటే బావుణ్ణు!

కొన్ని గంటలు ముందుకు జరిగితే చాలు కళ్యాణిని మరీ వికృతంగా మార్చే సంప్రదాయాలు పులిలా నోరావలిస్తాయి.

నుదుటి బొట్టు, చేతిగాజులు, తీసేసి తెల్లచీరని అతి రాక్షసంగా బహూకరిస్తుంది సంప్రదాయం.

తెల్లచీర!

కొత్త జీవితానికి శుభద్వారాలు తెరిచే శోభనం రోజున తానే స్వయంగా తెచ్చిచ్చాడు. తిరిగి మళ్లీ ఇన్నాళ్లకి మరో తెల్లచీర తనే కొనిచ్చాడు.

ఈ తంతు వద్దన్నా ఇరుగుపొరుగు లక్ష్యపెట్టలేదు. చివరికి కళ్యాణి కూడా!

''జరగనియ్యి. ఈ రకంగా నా భర్తపట్ల నాకున్న ప్రేమని నలుగురికీ తెలియనియ్యి'' అంది ముక్తసరిగా.

కాలం క్షణాల అడుగులతో ముందుకు వడివడిగా నడుస్తుంటే ఆ నడకని ఆప చేతకాని నేను మౌనంగా, శిలలా అక్కడే అలా కూర్చున్నాను.



★★★

లోకం నుంచి ఓ వ్యక్తి హఠాత్తుగా సెలవు పుచ్చేసుకుంటే అనివార్యంగా సాగే తతంగం ఇంత విషాదంగా, ఇంత భారంగా ఉంటుందని తెలియజెప్పిన ఆ పదిరోజులూ గడిచిపోయాయి.

సుమన్ తోడులేని లోకంలో ఏకాకిగా మిగిలిన కళ్యాణికి చెప్పవలసిన నాలుగు మాటలూ చెప్పి నా ఇంటికి వచ్చేసాను.

కళ్యాణికి మా ఆఫీసులోనే ఉద్యోగం లభించే హామీ ఉంది. ఆఫీసు వారిచ్చిన ఒకరోజు వేతనం సొమ్ము బాంకులో వుంది.

లేనిదల్లా ఏడడుగులు నడిచిన తోడు.

ఆ లోటు భర్తీ చేసేదెలా?

భర్తగా మళ్లీ ఆమె పక్కన నడిచేదెవరు? అద్దంలో నా ముఖం కన్పించింది వికృతంగా. నామీద నాకు అసహ్యమేసింది.

కళ్యాణిని ప్రేమించింది నిజం. ఇప్పటికీ ఆమెను ఆరాధిస్తున్న సంగతి నిజంగా నిజం.

ప్రేమించిన తొలినాళ్లలోనే హృదయం విప్పి ఆమె ముందు పరచలేని నేను ఇప్పుడు ఈ పరిస్థితుల్లో ఈ ప్రతిపాదన ఎలా వివరించేది?


అది సాధ్యమా? ఒకవేళ సాధ్యమే అయినా పదకొండో రోజు తెల్లవారుజామున చలిలో భర్తమీద ఆరాధనకు గుర్తుగా సంప్రదాయాన్ని గౌరవిస్తూ ఆమె త్యజించిన పూలు, బొట్టు, గాజుల సాక్షిగా ఆమె నిరాకరిస్తే?

అవున్నిజం.

కళ్యాణి సుమన్‌ని ఎంతగానో ప్రేమించింది. అతనే సర్వస్వం అనుకుంది. అందుకే ఎంతో ఆధునికత సంతరించిందనుకున్న ఆమె కూడా ఆ రోజు అన్నీ త్యజించింది.

ఇప్పుడు ఆ ప్రస్తావన తెచ్చినా ఆమె తప్పక నిరాకరి

# ఏ పాత్ర ఇచ్చినా న్యాయం చేకూర్చగలను-సిద్ధార్థ



ఎస్.వి.సుబ్బరాజుగారు నిర్మించిన 'పున్నమిరాత్రి'లో తెలుగులో మొదటిసారిగా ఫుల్‌లెన్త్ డ్రాక్యులా పాత్ర కనిపిస్తుంది.

ఆ వేషం వేసింది ఆరడుగుల మూడంగుళాల ఎత్తు, ఎత్తుకు తగ్గలావు-చూడగానే డ్రాక్యులాని గుర్తుకు తెచ్చే విగ్రహంగల నారాయణరెడ్డి. పి.సి.రెడ్డిగారు ఆయన పేరుని 'సిద్ధార్థ'గా మార్చారు.

ఈతనికి కాలేజీ రోజుల నుంచి నటన మీద మక్కువ. ఎన్నో నాటకాలలో వేశాడు. ''డబ్బారేకుల సుబ్బారాయుడు' అనే నాటిక వేసినప్పుడు ప్రముఖరంగస్థల నటులు, దర్శకులు కె.వెంకటేశ్వరరావు, ప్రముఖ నటులు రేలంగి వెంకట్రామయ్యగారు అభినందించి, ఆశీర్వదించిన సన్నివేశాన్ని నా జీవితంలో మరచిపోలేను'' అంటారాయన.

ఎన్నో చిత్రాలలో నటించారు. పొడుగు ఎక్కువవడం వల్లనో ఏమో అన్నీ ప్రతినాయక పాత్రలే! పున్నమిరాత్రి, లేడీ జేమ్స్ బాండ్, చండశాసనుడు, మేలుకొలుపు, ప్రేమికుల వేట చిత్రాలలో విలన్ వేషాలు వేసాడు.

ఒకసారి ఎన్.టి.రామారావుగారు ''బ్రదర్ మీది గ్రీక్ ఫేస్. మీకో వేషం ఇస్తాం. ఆంగ్ల యాసలో మాట్లాడాలి. వేస్తారా?'' అని డ్రైవర్‌రాముడు షూటింగ్‌లో అడిగారట.

అంత నటుడు అవకాశమివ్వడమే మహాభాగ్యమని సిద్ధార్థ ఆనందపడిపోయాడు. కానీ దురదృష్టం కొద్దీ హఠాత్తుగా జ్వరపడ్డాడు. ఆ చిత్రంలో నటించలేకపోయాడు.

ఆ తర్వాత ఓసారి కనిపించినపుడు రామారావుగారు ''బ్రదర్! మీకు చాణక్యచంద్రగుప్తలాంటి చిత్రంలో సెల్యూకస్ పాత్రనిస్తే ఎందుకు నటించలేదు'' అని కోపంగా అడిగారట.

''సార్! మీలాంటి మహానటుల చిత్రంలో నటించడమే మహాభాగ్యం కానీ..'' అంటూ జ్వరం రావడం మొదలైన విషయాలన్నీ విన్నవించుకున్నాడట.

రామారావుగారికి కోపం పోయి చండశాసనుడులో వేషం ఇచ్చారట.

''ఇలా ఎంతోమంది నన్నభిమానించి చక్కటి వేషాలిచ్చారు. వాళ్ళందరికీ కృతజ్ఞతలు. ఏ వేషం ఇచ్చినా చెయ్యగలను.. దేవుడు నాకిచ్చిన మరోవరం భారీ పర్సనాలిటీ'' అంటారు సిద్ధార్థ.

-వీఆర్పీ

---

స్తుంది. భర్త జ్ఞాపకాలే తోడుగా ఆమె ముందుకు సాగుతుంది. ఇందులో మరో వాదనలేదు.

★★★

ఆఫీసులో సుమన్ కుర్చీ ఖాళీగా కన్పిస్తూ నన్ను వెక్కిరిస్తూనే వుంది. ఓ మనిషిలేని శూన్యం ఇంతలా వెంటాడుతుంటే జీవితంలో శూన్యం ఎంతలా వేధిస్తుందో తెలియజేసే ఉదాహరణ కళ్యాణి.

ఆరోజు నేను ఆఫీసుకెళ్లగానే సుమన్ కుర్చీ ఖాళీగా కన్పించలేదు. నిండుగా నవ్వింది. ఆ సీట్లో కళ్యాణి నవ్వుతూ నన్ను పలకరించింది.

నూరేళ్ల తోడులేని ఈ శూన్యం ఇలా భర్తీ అయిందేమో?

ఆఫీసులో ఆరుగంటల కాలం నేను కళ్యాణికి తోడు. ఇంతే రాసేడేమో ఆ దేవుడు! పూర్వజన్మలో నేచేసిన కొద్దిపాటి పుణ్యం (అందామా?) రోజుకు ఆరుగంటలు అరుదైన తోడును ప్రసాదించింది.

అడపాదడపా టీ, టిఫిన్ కాలక్షేపాన్ని ఇస్తోంది. థాంక్‌గాడ్!

రోజులు గడుస్తున్నా కళ్యాణిలో మార్పులేదు. శోకతప్తలా కన్పిస్తోంది. దార్లో పాత సినిమా వాల్‌పోస్టర్ కన్పిస్తే చాలు సుమన్‌తో ఆ చిత్రానికి వెళ్లిన జ్ఞాపకాల నీలినీడలు ఆమెను వెన్నాడుతున్నాయేమో! ఆమె కన్నీటి శిల్పమవుతుంది.

టీవీలో ఇద్దరూ కలిసి చూసిన పాట విన్పిస్తే చాలు ఆమె ఆ పరిసరాల నుంచి పరిగెట్టి పారిపోతుంది.

ఆఫీసుకొస్తోంది. ఉద్యోగం చేస్తోంది. జీతం పుచ్చుకుంటోంది. అయినా ఆమెకు పండుగలు, పబ్బాలులేవు.

కళ్యాణి మళ్లీ మామూలు మనిషవుతుందా? నాలో ఇదే ఆలోచన! ఎంతకీ తెగని ఎడతెరిపి లేని ఆలోచన. అంతే!

★★★

ఆ రోజు-

కళ్యాణి ముఖంలో ఆనందం కన్పించింది. ఆఫీసుకు రాగానే టేబుల్, టేబుల్ దగ్గరకు వెళ్లి స్వీట్స్ పంచుతోంది. కళ్లల్లో మెరుపు. సుమన్ పక్కన నవవధువుగా కళ్యాణిలో కన్పించిన ఆనందం ఇప్పుడు కన్పిస్తోంది.

నా దగ్గరకు వచ్చింది కళ్యాణి. చేతిలో స్వీట్ పెడుతూ అంది ''సుమన్ చావలేదండీ''

ఆశ్చర్యపోయాను. ఈమెకు మతి చలించిందా? అన్పించింది నాకు.

తర్వాత నెమ్మదిగా చెప్పింది ''సుమన్ చచ్చిపోలేదు. నాలోనే ఉన్నాడు. నా తోడుగా నా నీడగా వున్నాడు. ఉంటాడు. నమ్మడంలేదుకదూ! డాక్టర్ చెప్పింది మరో ఆరునెలల్లో నేను సుమన్‌కి మళ్లీ జన్మనివ్వబోతున్నాను. ఈసారి సుమన్ నా భర్తకాదు, కొడుకు. పేగు తెంచుకు పుట్టబోయే కన్నకొడుకు.''

అంతలోనే ఆమె కళ్లల్లో కన్నీరు.

మళ్లీ అంటోంది కళ్యాణి ''సుమన్‌తో తరచూ అంటూ ఉండేదాన్ని-మీ చేతులతో మిమ్మల్ని మీరే ఎత్తుకునే రోజు తప్పక వస్తుందని. ఆ రోజు వచ్చేసింది. అయితే ఊయల ఊపేందుకు సుమన్ లేడు. కాదు, ఊయల్లోనే సుమన్ ఉన్నాడు. సుమన్ పుడతాడు. అచ్చం అలాంటి రూపంతో అతడే పుడతాడు. మరో ఆరునెలల్లో సుమన్ నా ఇంటి ముంగిట్లో చిన్ని కృష్ణుడిలా నర్తిస్తాడండీ. సుమన్ చావలేదు'' చెప్పింది కళ్యాణి.

అప్పుడ్నిజం. తోడంటూ లేని ఓ శూన్యం భర్తీ చేసేందుకు మరో ప్రత్యామ్నాయం ఎప్పుడూ ఉంటుంది.

'జీవితమా! నీవెంత చిత్రమైనదానివి' నా గుండె చప్పుడును అనువదిస్తే అచ్చంగా అదే భావం!

అంతే!

★

---

## సెక్స్ సింబల్



మమతా కులకర్ణి ఎంత సెక్సీగా పోజులివ్వగలదో అందరికీ తెలుసు. ఈ విషయమై మమతాని ఎవరైనా అడిగితే- ''నేను సెక్స్ సింబల్‌నని అనుకోను. కానీ జనం నన్ను అలా గుర్తిస్తే మాత్రం బోల్డు సంబరంగా అనిపిస్తుంది. అసలలాంటి గుర్తింపే అదోలాంటి మత్తునిస్తుంది. మరో విషయం-నాకు ఎలాంటి సెక్సువల్ ఫాంటసీలు లేవు. నా దృష్టిలో అసలు సిసలైన మేల్ సెక్స్ సింబల్ వినోద్‌ఖన్నా. నిజంగా అతను భలే సెక్సీగా కనిపిస్తాడు. ఇది విన్న ఆయన ఏమనుకున్నా సరే, ఇదే నా అభిప్రాయం. ఆయన వయసుని బట్టి నేను ఆయనకి కూతురులాంటి దాన్ని కావచ్చు. కానీ వినోద్‌ఖన్నా మాత్రం రియల్ సెక్స్ సింబల్ అనడంలో అతిశయోక్తి లేదు'' అంటూ సెలవిచ్చింది మమతా కులకర్ణి.

మరి అందుకనే మమతా అంతగా పాపులర్ అయింది! కాదంటారా?

-జె.ఎం.